

మీ జీకే.. ఓకేనా?

# కరెంట్ మీటర్

**1** అల్బేనియా వేదికగా జరిగిన ప్రపంచ క్యాడెట్ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ అండర్– 8 విభాగంలో విజేతగా నిలిచిన తెలంగాణకు చెందిన బాలుడు ఎవరు?

**2** ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన నివాస భవన సముదాయాన్ని దుబాయ్‌లోని మెరీనా ప్రాంతంలో నిర్మించనున్నారు. సుమారు 517 మీటర్ల ఎత్తుతో, 122 అంతస్తుల్లో నిర్మితం కానున్న ఈ ఆకాశహర్మ్యం పేరేంటి?

**3** అడ్మిరల్ హరికుమార్ పదవీ విరమణ పొందడంతో... భారతీయ నావికా దళానికి 26వ అధిపతిగా ఎవరు నియమితులయ్యారు?

**4** రెండో ప్రపంచ యుద్ధ కాలానికి చెందిన ఓ తుప్పు పట్టిన భారీ నౌక చైనా– ఫిలిప్పీన్స్ దేశాల మధ్య ఇటీవల అలజడికి కారణంగా నిలిచింది. అమెరికా నుంచి ఫిలిప్పీన్స్‌కు బదిలీ అయిన ఆ నౌక పేరేంటి?

**5** సబ్బులు మొదలుకుని స్థిరాస్తి వరకు విభిన్న రంగాల్లో వ్యాపారం నిర్వహిస్తున్న ప్రముఖ భారతీయ సంస్థను వారసులు పంచుకోవాలని ఒప్పందం చేసుకున్నారు. ఆ వ్యాపార సంస్థ ఏది?

**6** మధ్య ఆసియా ప్రాంతం ఆరునెలలుగా యుద్ధజ్వాలలతో అట్టుడికి పోతున్నది. పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడికి వ్యతిరేకంగా అమెరికా విశ్వవిద్యాలయాల్లో నిరసనలు హోరెత్తుతున్నాయి. ఈ సందర్భంగా పాలస్తీనాకు మద్దతుగా ధర్నా చేసినందుకు ఓ భారతీయ విద్యార్థినిని అమెరికా పోలీసులు అరెస్టు చేశారు. ఆమె ఎవరు?

**7** 'గోల్డ్‌మ్యాన్ ఎన్విరాన్‌మెంటల్ ప్రైజ్'ను పర్యావరణ విభాగంలో నోబెల్ పురస్కారానికి సమానంగా పరిగణిస్తారు. ఈ ఏడాదికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం ఓ భారతీయ అటవీ, గిరిజన హక్కుల ఉద్యమకారుడికి ప్రకటించారు. ఆయన ఎవరు?

**8** కొత్త రాతి యుగం నాటి కంకణశిల (రింగ్‌స్టోన్)ను ఇటీవల కొత్త తెలంగాణ చరిత్ర బృందం గుర్తించింది. ఆరువేల ఏండ్ల పురాతనమైన పరికరంగా అంచనావేస్తున్న ఈ కంకణశిల ఏ ఊళ్లో బయల్పడింది?

**9** స్వామి వివేకానందుడు 1897లో రామకృష్ణ మిషన్ స్థాపించాడు. ఇటీవల మిషన్‌కు 17వ అధ్యక్షుడి నియామకం జరిగింది. ఆయన ఎవరు?

**10** అందాల పోటీలంటే యువతులకే ప్రత్యేకం అనుకుంటారు. అయితే, ఇటీవల అర్జెంటీనాకు చెందిన 60 ఏండ్ల మహిళ బ్యూనస్ ఎయిర్స్‌లో జరిగిన అందాల పోటీల్లో విజేతగా నిలిచింది. ఆమె పేరేంటి?

















## జవాబులు

1. అదుల్ల దివిత్‌రెడ్డి
2. సిక్స్ సెన్సెస్ రెసిడెన్సెస్
3. అడ్మిరల్ దినేశ్ కుమార్ త్రిపాఠి
4. బీఆర్‌పీ సియెరా మాడర్
5. గోద్రెజ్ గ్రూప్
6. అచింత్య శివలింగన్
7. ఛత్తీస్‌గఢ్ బచావో ఆందోళన్ సమితి కన్వీనర్ అలోక్ శుక్లా
8. ములుగు జిల్లా కన్నయ్యగూడెం మండలం భూపతిపూర్ గ్రామం
9. స్వామి గౌతమానందజీ మహారాజ్
10. అలెజాంద్రా మారిసా రోడ్రిగ్జ్